

సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 264 పేజీలు: 4 శనివారం 1-2-2025 వెల: 5/రూ -



విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606


## గంజాయి తరలిస్తూ పట్టుబడిన విలేకరులు!!!

బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తో పాటు మరో ఇరువురు అరెస్టు

జర్నలిజం మాటున నకిలీల దందాలు

చిల్లరగాళ్లతో బజారున పడుతున్న జర్నలిజం




**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** జర్నలిజం పేరుతో పేక్ స్టిక్కర్లు తగిలించుకొని అక్రమ దందాలకు వసూళ్లకు పాల్పడుతూ జర్నలిజం వృత్తిని అపహాస్యం పాలు చేస్తున్న దుర్మార్గులు చట్టం దృష్టిలో తప్పించుకోలేరన్నదానికి నిదర్శనంగా అక్రమంగా గంజాయిని తరలిస్తూ ముఠా భద్రాద్రి జిల్లాలో పట్టుబడిన సంఘటన గురువారం వెలుగు చూసింది. వివరాలలోకి వెళ్తేభద్రాచలంలోహైదరాబాద్ నార్కోటిక్స్ శాఖ అధికారులు గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ దగ్గర జరిపిన వాహనతనిఖీల్లో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు, అతని సోదరుడు పండగ వెంకటేశ్వర్లు, మరో వ్యక్తితో కలిసి కారులో తరలిస్తున్న గంజాయితో పట్టుబడ్డారు. భద్రాచలం ప్రాంతంలో గంజాయి రవాణా చేస్తూ, అనేకమంది అనేక సందర్భాల్లో పోలీసులకు పట్టుబడిన సంఘటనలు వెలుగు చూస్తున్నాయి.పాత్రికేయులే గంజాయి తరలిస్తూ పట్టుబడటం తీవ్ర సంచలనం సృష్టించింది. హైదరాబాద్ కు చెందిన నార్కోటిక్స్ అధికారులు స్థానిక బ్రిడ్జి చెక్ పోస్ట్ వాహనాలు తనిఖీలు చేసే సమయంలో వచ్చిన హ్యుండాయ్ గ్రాండ్ ఐ10 ఆస్టా(నంబర్: ఏపీ37 బి యు 5216) కారును తనిఖీ చేశారు. ఆ కారులో ఉన్న 81.950 కిలోల ఎండు గంజాయి వారికి లభ్యమైంది. ఆ గంజాయి తరలిస్తున్నకారులోని ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని విచారించి నార్కోటిక్స్ అధికారులు వారి వివరాలు రాబట్టారు. వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సోంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి, బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు పట్టుబడ్డాడు. అతని తమ్ముడు మరో విలేకరి పండగ వెంకటేశ్వర్లు, ఛత్తీస్ గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, కుంట తాలూకా మర్లగూడ గ్రామానికి చెందిన మడవినంద పట్టుబడ్డారు. కారు, గంజాయి తో సహా స్వాధీనం చేసుకున్న అధికారులు వాటితోపాటు నిందితులను భద్రాచలం టౌన్ పోలీసులకు అప్పగించి వివరాలు వెల్లడించారు.





# బాలికల హాస్టలు ఆకస్మికంగా తనిఖీలు

కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ.డోలా శ్రీబాలవీరాంజనేయ

**సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం ఒంగోలులో అంబేద్కర్ భవన్ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలు ( ఆనంద నిలయం) ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.**



సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ.డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి శుక్రవారం ఒంగోలులో అంబేద్కర్ భవన్ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలు ( ఆనంద నిలయం) ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ హాస్టల్లో జరుగుతున్న మరమ్మతు పనులను వారు పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలన్నది ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. అందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులకు ఈ ఏడాది రూ.143 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఈ హాస్టలులో రూ.9.30 లక్షలకు పైగా విలువైన మరమ్మతు పనులు చేస్తున్నామని, మరో 30 లక్షలతో హాస్టల్ పైన రెండు గదులను కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రత్యేక అవసరాలను మంత్రి తెలుసుకున్నారు. ఆ మేరకు కూడా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా ఇస్తామని చెప్పారు. విద్యార్థుల ఆసక్తి మేరకు మెనూలో మార్పులు చేసి, వారికి భోజనం పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో పోషకాహార విలువలు తగ్గకుండా చూసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇక్కడ 21 మంది ఉన్నారని అధికారులు తెలుపగా, అందరూ కూడా మంచిగా చదువుకొని మొదటి ప్రయత్నంలోనే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మంత్రి చెప్పారు. ఈ విధమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా విద్యార్థులకు నైట్ డ్రెస్సులు, టవల్స్ ఇస్తామని మంత్రి ప్రకటించారు.

**వల్లూరమ్మ గుడికి రూ.1.50 కోట్లు**


ఒంగోలు శివారులోని వల్లూరమ్మ గుడి అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని మంత్రి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి , దేవాదాయ శాఖ మంత్రి శ్రీ.ఆనం రామ నారాయణరెడ్డి కి ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

2లో

# కడపలో మహానాడు

## త్వరలోనే పార్టీ ఎన్నికల నోటిఫికేషన్

## మార్చి నుంచి ప్రజల్లోకి ఎమ్మెల్యేలు, పార్టీ యంత్రాంగం



టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన టీడీపీ పొలిట్ బ్యూరో మీటింగ్ మూడున్నర గంటల పాటు కొనసాగింది. ఈ సమావేశంలో ప్రధాన అంశాలపై చర్చించారుమే నెలలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నిర్వహించిన పొలిట్ బ్యూరో సమావేశంలో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియపై ప్రాధాన్యతతో చర్చించుకున్నారు. మహానాడుకు ముందే పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని నిర్ణయించారు. త్వరలోనే పార్టీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుందని సమాచారం.

2లో

## ఆప్ ఢిల్లీ అభివృద్ధిని అడ్డుకుంది

**రాజధానిని రాజకీయ ఏటీఎంలా వాడుకుంటోంది**

**ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం**



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ అభివృద్ధిని ఆప్ అడ్డుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. ఇతర రాష్ట్రాల్లో పార్టీ పురోగతి కోసం ఢిల్లీని రాజకీయ ఏటీఎంలా వాడుకుంటోందన్నారు.

2లో

## రాష్ట్రంలో నేటి నుంచి పెరగనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు

రూ.13 వేల కోట్ల ఆదాయార్జన లక్ష్యంగా సర్కారు అడుగులు

ఇళ్లు, ఇళ్ల స్థలాలు, మొండి గోడలున్న ఇళ్లు, షెడ్లనూ వదల్లేదు

ఆందోళనతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు క్యూ కట్టిన ప్రజలు..

# 'ఐటీ' కటాక్షించేనా?

## నేడే 2025-26 కేంద్ర బడ్జెట్..

- పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- అంటూ బడ్జెట్‌కు ముందు ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలు
- మోదీ మూడోసారి గెలిచాక తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇది
- వ్యవసాయం, ఉపాధి, ఇన్‌ఫ్రా, చిన్నతరహా పరిశ్రమలపై ఫోకస్
- ఆదాయపు పన్ను విషయంలో విప్లవాత్మక నిర్ణయాలుంటాయని ఊహాగానాలు
- పాత పన్ను విధానంపై నిరాసక్తత కలిగేలా చర్యలు తీసుకునే అవకాశం
- ఆర్థిక వ్యవస్థ నెమ్మదించినందున వినియోగాన్ని పెంచేలా నిర్ణయాలు
- పేదలను ఊరడించేలా నిర్ణయాలుంటాయని అందరిలో ఆశలు



మరి కొద్ది గంటల్లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో వెలువడిన కేంద్ర ఆర్థిక సర్వేతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు వేతన జీవులు, మధ్య తరగతి వర్గాల్లో ఆశలను పెంచుతున్నాయి. 2014 నుంచి పన్నుల శ్లాబులు మార్చకపోవడం.. మండిపోతున్న నిత్యావసరాల ధరలకు అనుగుణంగా జీతాలు పెరగని నేపథ్యంలో ఈదఫా వేతన జీవులకు ఊరట లభిస్తుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. శుక్రవారం విడుదలైన ఆర్థిక సర్వే ఇదే సంకేతాలనిచ్చింది.

2లో



## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ...

**కందుకూరు అస్త్రం న్యూస్ :** కందుకూరు పట్టణంలోని పెద్ద బజారులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాష్ట్ర విద్యా మరియు మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్యుల కు ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలియజేశారు..శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరూ కలగాలని దుష్టులను శిక్షించి మంచివారిని రక్షించడానికి జగజ్జనని శ్రీ కన్యకా పరమేశ్వరి అవతారం దాల్చారు.. కందుకూరు నియోజకవర్గం ప్రజలందరికీ వాసవి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆకాంక్షించారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మురారిశెట్టి సుధీర్, కోత్తూరి వెంకట సుధాకర్ కోట నరసింహం, కోటా కిషోర్, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ళ వేణు, తాతా లక్ష్మీనారాయణ, కాకుమాని ప్రవీణ్, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధు, ముచ్చు శ్రీను, బెజవాడ ప్రసాద్ వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ మరియు పార్టీ నాయకులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవటం పై దృష్టి సారించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి .డోలా బాల వీరాంజనేయ స్వామి



**టంగుటూరు : అస్త్రం న్యూస్ :** జిల్లాలో ఉన్న నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవటం పై దృష్టి సారించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి .డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో శుక్రవారం నాయుడుపాలెంలోని తన నివాసంలో మంత్రి చర్చించారు. సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి , ఆ ప్రాజెక్టును పూర్తి చేయటానికి అవసరమైన బడ్జెట్ పై అధికారులతో మాట్లాడారు. ముసి, పాలేరు నదిలో నీళ్లు వృధాగా సముద్రంపాలు కాకుండా అవసరమైన చోట చెక్ డ్యాములు నిర్మించే విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు ఆయన చెప్పారు. అదేవిధంగా ఒంగోలు బ్రాంచ్ కెనాల్ 14వ మైలు వద్ద ఎస్కేప్ షట్టర్ మరమ్మతు పనుల పైనా మంత్రి ఆరాతీశారు. తక్షణమే చేపట్టాల్సిన పనులు, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ అంచనాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి , ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఏ ఈ శంకరరావుకు ఘన సత్కారం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని తన సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న స్థానిక సబ్ స్టేషన్ ఏఈ కర్రి శంకరరావుకు,ఇటీవల బదిలీ అయిన సిబ్బందిని, శుక్రవారం సాయంత్రం సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏఈశంకరరావు మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తూ వినియోగధారుని అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇటీవల బదిలీ అయిన అరుణ్ కుమార్, సమర్పణరావు, వరదపురెడ్డి వెంకటరావు, రొంగలి నాగేశ్వరరావును సిబ్బంది సత్కరించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ముత్యాలనాయుడు, లైన్ ఇనస్పెక్టర్ శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ జె.ముత్యాలనాయుడుపాల్గొన్నారు.

# చెరువుల ఆదాయం సర్పంచ్ స్వాహా??

### చేపల చెరువుల అక్రమాలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం!

### గ్రామ సర్పంచ్ పై ఆరోపణ!!!



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** పంచాయతీ, ప్రభుత్వ చెరువుల్లో చేపల విక్రయానికి బహిరంగ వేలం పాట నిర్వహించి లక్షలు స్వాహా చేశారంటూ పెదనందిపల్లి సర్పంచి సోమిరెడ్డి సన్నిబాబుపై అదే గ్రామానికి చెందిన కొంత మంది లిఖిత పూరకంగా ఆరోపించారు. అతని అవినీతిపై ఆధారాలతో సహా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తున్నట్లు వారు అందించిన పత్రంలో పేర్కొన్నారు.గ్రామ పంచాయతీకిచెందాల్సిన ఆదాయాన్ని స్వాహా చేసిన సర్పంచ్ ను పదవి నుంచి బర్తరఫ్ చెయ్యాలని వారు డిమాండు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొరుప్రోలురామలింగస్వామి, వార్డుసభ్యుడు వి. రామునాయుడు, సోమిరెడ్డి అమ్మతల్లి నాయుడు శుక్రవారం విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తమ గ్రామానికి చెందినకోనేరు, భామసాగరం, లక్ష్మీ సాగరం, కంసాల బంద, బొంతువాని బంద,నేరళ్ల చెరువుల్లో చేపల పెంపకంతో పాటు చేపలు విక్రయించుకోడానికి 2022లో సర్పంచినిర్వహించిన వేలం పాటలో రూ. లక్షకు పైబడి వేలంపాట సొమ్ము వచ్చిందన్నారు. ఆ ఏడాది నుంచి నేటి వరకు చెరువుల మీద వస్తున్న ఆదాయం సుమారు రూ. 5లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వ చెరువుల్ని అనధికారికంగా వేలం వెయ్యడమే కాకుండా, వాటి మీద వచ్చిన ఆదాయాన్ని స్వాహా చేసిన సర్పంచిపై విచారణ చెయ్యాలని వారు డిమాండు చేశారు. ఈ వేలం పాట విషయమై తాము సమాచార హక్కు చట్టం ద్వారా పంచాయతీ కార్యదర్శి వంతలమోదేశ్వర్రావుని సమాచారం కోరగా వేలంపాట నిర్వహించలేదనిలిఖితపూరకంగా సమాధానమిచ్చారన్నారు. ఈ సంఘటనపై సర్పంచ్ ను వివరణ కోరగా ప్రభుత్వ చెరువుల్ని వేలం వేసినట్లు తనపై వచ్చిన ఆరోపణల్ని సర్పంచి సోమిరెడ్డి సన్నిబాబు ఖండించారు. రాజకీయ దురుద్దేశంతో తనపైనిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజల సొమ్ముని దోచుకు తినే ఖర్మ తనకు పట్టలేదన్నారు.

## ఏటీఎంలో నగదు దొంగి లించేందుకు యత్నం

### పోలీసుల అదుపులో నిందితుడు



**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** మద్యం మత్తులో ఏటీఎంలోని నగదు దొంగిలించేందుకు యత్నించి వ్యక్తిని పోలీసులు తక్షణమే స్పందించి 24 గంటల్లో పట్టుకొని అరెస్ట్ చేశారు. కంచరపాలెం క్రైం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కంచరపాలెం ప్రాంతానికి చెందిన పైడి సంతోష్ కుమార్ (30) గురువారం వేకువ జామున సుమారు రెండు గంటల సమయంలో మద్యం మత్తులో మాధవధార ప్రధాన రహదారిలోని ఎస్ బీఐ ఏటీఎంలో నగదును దొంగిలించేందుకు వెళ్లాడు. ఏటీఎం యంత్రం తెరిచేందుకు తీవ్రంగా ప్రయత్నించగా ముంబయి లోని కమాండ్ కంట్రోల్ రూం కీ సందేశం వెళ్లింది. వెంటనే వారు విశాఖ సీపీకి సమాచారం ఇవ్వడంతో, సీపీ కంచరపాలెం క్రైం పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్రైం ఏసీపీ లక్ష్మణ రావు, సీఐ శ్రీనివాసరావు సంఘటనా ప్రాంతా నికి చేరుకొగా సంతోష్ కుమార్ అప్పటికే అక్కడ నుంచి పరారయ్యాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టి సంతోష్ కుమార్ ను 24 గంటలలోపే అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. నిందితుడు పై గతంలో ఎయిర్ పోర్టు క్రైం పోలీసు స్టేషను లో కేసు నమోదైనట్లు శుక్రవారం కంచరపాలెం క్రైం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో క్రైం ఎడిసిపి మోహనరావు వెల్లడించారు. కేసు త్వరిత గతిన పూర్తి చేసిన వెస్ట్ సబ్ డివిజన్ సీఐ నిమ్మకాయల శ్రీనివాసరావు, ఇతర సిబ్బందికి ప్రత్యేకంగా అభినందించారు.

## ఆప్ ఢిల్లీ అభివృద్ధిని అడ్డుకుంది

మోదీ శుక్రవారం నాడిక్కడ ద్వారకలో ప్రచారసభలో మాట్లాడారు. ఢిల్లీ పురోభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారును ఎన్నుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. అధునాతన ఢిల్లీకి బీజేపీ కట్టుబడి ఉందనడానికి ఇటీవల ప్రారంభించిన యశోభూమి కన్వెన్షన్ సెంటర్ ఉదాహరణ అన్నారు. వేరే రాష్ట్రాల్లో విస్తరించేందుకు ఆప్ ఢిల్లీ వనరులను ఖాళీ చేసిందని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఢిల్లీని ఏటీఎం కార్డు లాగా వాడుకుంటోందన్నారు. కాంగ్రెస్ రాజకుటుంబం గిరిజన రాష్ట్రపతిని అవమానించిందన్నారు. ఆప్ ప్రభుత్వం తమ సమయమంతా ఇతర రాష్ట్రాలతో పేచీలకే వెచ్చిస్తోందని మండిపడ్డారు. కేంద్రంతోనూ, ఉత్తరప్రదేశ్, హరియాణాలతో నిత్యం కలహిస్తోందన్నారు. దాంతో ఢిల్లీ అభివృద్ధి కుంటుపడుతోందున్నారు. ఇలాంటి వాళ్లు అధికారంలో ఉంటే అభివృద్ధిలో ఢిల్లీ వెనుకబడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కలహాలలో మునిగితేలే ప్రభుత్వం కంటే సమన్వయంతో ముందుకు సాగే ప్రభుత్వం ఢిల్లీకి అవసరమన్నారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూసే ప్రభుత్వం కావాలన్నారు. బీజేపీని గెలిపిస్తే అవినీతిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. అన్నా హజారే ఉద్యమాన్ని అపహస్యం చేస్తూ ఆప్ సర్కార్ అవినీతిలో మునిగిపోయిందని, ప్రజలకు ద్రోహం చేసిందని మోదీ అన్నారు.

## బాలికల హాస్టలు ఆకస్మికంగా తనిఖీలు



(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ ఈ హాస్టల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సగం పూర్తయ్యాయని, మిగిలినవి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు అవసరమైన ఆల్ ఇన్ వన్ గైడులు నాలుగు రోజుల్లోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి , కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ. లక్ష్మా నాయక్ , దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి జి. అర్చన, ఏ. పి .ఈ. డబ్ల్యూ. ఎస్ .ఐ .డి .సి . ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, ఇతర అధికారులు ఉన్నారు.

## రాష్ట్రంలో నేటి నుంచి పెరగనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు

అమరావతి: రాష్ట్రంలో నేటి నుంచి రిజిస్ట్రేషన్ చార్జీల బాదుడు మొదలవ్వనుంది. ఒక్క అమరావతి ప్రాంతంలో మినహా అన్ని చోట్ల రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ల చార్జీల పెంపుపై తీవ్రంగా కసరత్తు చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా ఆస్తుల విలువ పెంచి, తద్వారా రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదనలకు జిల్లాల్లోని జేసీ కమిటీలు సైతం తాజాగా గురువారం ఆమోదం తెలపడంతో శనివారం నుంచి పెరిగిన చార్జీలు అమలులోకి రానున్నాయి. ఇప్పుడున్న దానికంటే 40%-%50 శాతంపైగానే రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ప్రజలపై భారం మోపుతోంది. మరోవైపు ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను నిలిపేసింది. బహిరంగ మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. విద్యుత్ చార్జీల పెంపు, మద్యం దందాతో ప్రజల నడ్డి విరుస్తోంది. ప్రభుత్వ నిర్లక్ష్యానికి తోడు ప్రకృతి వైపరీత్యాలు జన జీవితాలను తీవ్రంగా దెబ్బతీశాయి. దీంతో సామాన్యుల్లో కొనుగోలు శక్తి క్షీణిస్తోంది. ఇలాంటి తరుణంలో చంద్రబాబు ప్రభుత్వం మరోసారి ప్రజలను బాదేందుకు సిద్ధమైంది. భూముల విలువతో పాటు నిర్మాణాల విలువలను భారీగా పెంచేసింది. పూరిళ్లు, రేకుల షెడ్లు, పెంకుటిళ్లు, గోడలు లేని ఇళ్లను సైతం వదిలి పెట్టకుండా ఆదాయం కోసం వాటి విలువలను పెంచేసింది. పర్యవసానంగా నగరాల్లో అపార్టుమెంట్లు, ప్లాట్లు కొనుగోలు చేసే వారిపై ఏకంగా రూ.లక్షల్లో భారం పడనుంది. ప్రాంతాలను బట్టి భూముల క్లాసిఫికేషన్ చేసి రేట్లు నిర్ధారించింది. గతానికి భిన్నంగా ప్రాంతాన్ని బట్టి కాకుండా, స్థలాన్ని బట్టి రేటు నిర్ణయించడం గమనార్హం.

# కడపలో మహానాడు

ఈ సమావేశంలో నామినేటెడ్ పదవుల భర్తీపై సుదీర్ఘంగా చర్చించారు. మూడో దఫా నామినేటెడ్ పోస్టుల భర్తీకి అర్హుల జాబితా సిద్ధం కాగా ఒకటి రెండు రోజుల్లో జాబితాను విడుదల చేయాలని యోచిస్తున్నారు.అసెంబ్లీ సమావేశాల అనంతరం మార్చి నుంచి ఎమ్మెల్యేలు, పార్టీ యంత్రాంగం ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లే విధంగా కార్యాచరణను సిద్ధం చేశారు. పార్టీ సభ్యత్వ నమోదుపై కూడా సమాలోచనలు జరిగాయి.పొలిట్ బ్యూరోలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని నిర్ణయం.మూడు నెలల వ్యవధిలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కమిటీల వరకు ఎన్నికలు పూర్తోయాలి.మహానాడులో చంద్రబాబును మరోసారి టీడీపీ అధ్యక్ష పదవికి ఎన్నుకునే ార్యాచరణ సిద్ధం.సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మహానాడు వరకు కొనసాగి, అధ్యక్షుడిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత ముగుస్తుంది. బడుగు, బలహీన వర్గాలకు కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ నిర్ణయం.

## 'ఐటీ' కటాక్షించేనా?

2023-24లో కంపెనీల లాభాలు 22.3 శాతం పెరగగా ఇదే సమయంలో ఉద్యోగాల కల్పన వృద్ధి 1.3 శాతానికి పరిమితం కావడం.. సంస్థలు వ్యయాల నియంత్రణ పేరుతో సిబ్బంది సంఖ్యతో పాటు వేతనాల్లో కోత పెడుతుండటంపై సర్వే ఆందోళన వ్యక్తం చేసింది. 2002-03లో దేశ జీడీపీలో 2.1 శాతంగా ఉన్న కార్పొరేట్ కంపెనీల లాభాలు 2023-24 నాటికి ఏకంగా 4.8 శాతానికి చేరుకున్నాయని, ఇదే సమయంలో వేతనాల పెరుగుదల చాలా తక్కువగా ఉండటం ఆర్థిక అసమానతలను పెంచుతుందని సర్వే పేర్కొంది. అయితే దేశ ఆర్థిక పరిస్థితేమీ అంత గొప్పగా లేదు. వృద్ధి నెమ్మదించింది. అమెరికాలో ట్రంప్ విజయం సాధించుటమేకాక... భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు పెంచుతామని బెదిరిస్తున్నారు. స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థలు పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నాయి. గడిచిన కొన్నేళ్లుగా విపరీతంగా పెరగటంతో... ఇపుడు బ్లూచిప్, చిన్న, పెద్ద అనే తేడాల్లేకుండా అన్ని కంపెనీల్లోనూ విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఫారిన్ ఫండ్స్) తమ వాటాలను అయినకాడికి తెగనమ్మేస్తున్నాయి. ఇక ద్రవ్యోల్బణం పెరుగుతోంది... డాలర్తో పోలిస్తే రూపాయి భారీగా పతనమవుతోంది. నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోందే తప్ప తగ్గటం లేదు. ఇలాంటి సమస్యలతో దేశం ఉక్కిరిబిక్కిరవుతున్న సమయంలో 2025%-%26 కేంద్ర బడ్జెట్ను శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్నారు.


# నకిలీ పత్రాలతో గిరిజన మహిళకు అన్యాయం

## తోడబుట్టిన వాడే మోసం

## గిరిజన మహిళకు ఆగని బెదిరింపులు

## ధన బలంతో రెచ్చిపోతున్న గిరిజనేతరుడు






**అల్లూరి జిల్లా /హుకుంపేట, అస్త్రం న్యూస్:** హుకుంపేట మండల కేంద్రంలో గిరిజన మహిళ తన భూమి కబ్జా చేశారు తనకు ఇప్పించాలని చేపట్టిన దీక్షకు పలు గిరిజన సంఘాలు మద్దతు ఇచ్చాయి. శుక్రవారం గిరిజన సంఘాల నేతలు బాధితురాలతో మాట్లాడి వివరాలు అడగ్గా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మొదట నకిలీ ధ్రువపత్రాలు రెండోది తోడా పుట్టిన వాడు అప్పు అని చెప్పి ఆమెతో సంతకం పెట్టించుకొని మోసం చేసి ఏకంగా అమ్మేసిన సంఘటన నేడు బయటపడిందన్నారు. ఈ దీక్షలో గిరిజన సంఘం నేత కృష్ణారావు మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టం అనే కాదు గిరిజనుల హక్కులు చట్టాలు తుంగలోకి తొక్కుతున్నది గిరిజనేతరులు ఒక ఎత్తు అయితే అంతకు మించి అధికారులే నిర్లక్ష్యమేనన్నారు. గతంలో అక్రమ కట్టడాలు కడుతున్నారని గిరిజన సంఘాలు పోరాటం చేస్తే తక్షణమే స్పందించిన అధికారులు హుటాహుటిన వచ్చి ఈ నిర్మాణాలు ఆపివేయాలని,ఇది అక్రమ నిర్మాణం అని చెప్పడం తప్ప చర్యలు తీసుకోరని,మళ్లీ నిర్మాణాలు జరిగినప్పుడు మళ్ళీ వెళితే అదే అధికారులు వాళ్ళ దగ్గర పత్రాలు ఉన్నాయని అంటారని, మరి ఆ పత్రాలు ఇచ్చేది వారే కదా! ఆనాడు లేని పత్రాలు ఈనాడు వచ్చాయంటే అధికారులు ముడుపులు తీసుకుంటూకొమ్ముకాస్తున్నారనేది నేరుగా స్పష్టమవుతుందన్నారు. హుకుంపేట ప్రధాన కేంద్రంలోచాకలి శివ అనే గిరిజనేతరుడు చట్ట విరుద్ధంగా బహులంతాస్తులు కడుతున్నాడని గిరిజన సంఘాల ధర్నా చేపడితే జిల్లా అధికారులు స్పందించి నేరుగా వచ్చి భవనం పై అంతస్తు తొలగించమని ఆదేశాలు జారీ చేయగా సంబంధిత అధికారులు ముందు తలలు ఊపి నెలలు కావస్తున్న నేటి వరకు చర్యలు తీసుకోలేదని, ఇది చూస్తుంటే దీనికి అర్థం ముడుపులు కాకపోతే ఇంకేమిటని ప్రశ్నిస్తూ దీనిపై ఆదేశాలు జారీ చేసిన పీవో,సబ్ కలెక్టర్ కు మీరు ఆదేశాలు జారీచేసిన పట్టించుకోలేదని సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేయడం ఖాయమని, పోరాటం చేస్తున్న గిరిజన మహిళపై దౌర్జన్యంకు దిగి ఖాళీ చేయమని బెదిరిస్తున్న వారిపై అధికారులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, గురువారం రాత్రి గిరిజనేతరుడు అలీ ఆయన భార్య ఆమెపై దాడి చేసేందుకు సిద్ధమై వాగ్వాదం కు దిగడం చూస్తుంటే గిరిజనులపై అక్రమార్కులు ఏ విధంగా దౌర్జన్యం చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. అలీ అనే వ్యక్తి ధనవంతుడు కావడంతో అధికారులను తన వైపు తిప్పుకొని ఆయనకు అనుకూలంగా ఉండేలా చక్రం తిప్పుతున్నాడని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించకుంటే ఆందోళనలు చేయక తప్పదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.



## వరాహపురంలో పౌరహక్కుల దినోత్సవం

**చీడికాడ అస్త్రం ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో వరహాపురహా పురం అంబేద్కర్ కాలనీలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మొన్నటిరింగ్ కమిటీ మెంబర్ మరు వాడ ఈశ్వర్ రావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తులు అంబేద్కర్ కాలనీలో తాగునీటికి వెళ్లడానికి సరైన రహదారి లేదని రహదారి కబ్జాలకి అక్రమాలకు గురైందని రెవెన్యూఆర్ఐ, విఆర్ఓకి చూపించారు. గ్రామ కాలనీలో సరైన డ్రైనేజీ సౌకర్యం లేనందున ఎక్కడికక్కడ నీరు నిలవ అయ్యి దోమలు ఎక్కువైన ఇళ్లల్లో ఉంటున్న వారికి కుడుతున్నాయని,గ్రామపంచాయతీ అధికారులు ఎస్సీ కాలనీ శుభ్రపరచడంలో వివక్షచూపుతున్నారని తెలిపారు. కాలనీలో అంబేద్కర్ భవనం కావాలని కాలనీవాసులు కోరారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉన్న ఎలక్ట్రికల్ స్తంభంపై వైర్లను హ్యాంగ్ లేయర్ విగ్రహానికి పక్కనే ఉండడంతో అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాలకు దండలు వేయడానికి వెళ్ళినప్పుడు ప్రమాదం జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ఈ సమస్యను విద్యుత్ శాఖకు తెలిపి సమస్య పరిష్కరించాల్సిందిగా వారు కోరారు. దీనిపై స్పందించిన ఆర్ ఐ రామారావు విద్యుత్ అధికారులతో మాట్లాడి వెంటనే పక్కకు మార్చుమని తెలిపారు. ఇక్కడ గుర్తించిన సమస్యలను జిల్లా అధికారులకు తెలిపి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓ, విలేజ్ సర్వేయర్ ,సోషల్ వెల్ఫేర్, సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ వి ఆర్ పి, వీఆర్ఏ పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మార్పణ మహోత్సవం



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కొల్లేపర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విశేష పూజలు, పంచామృత అభిషేకం అగ్ని ప్రతిష్టాపన హోమం వైభవంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారకంగా ఈ దినోత్సవం ప్రకటించడంతో సంఘ సభ్యులుహర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మట్టే వీర వెంకట వర ప్రసాద్ వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి వెళ్తున్నా ఎంపీ తనూజరాణి



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** ఢిల్లీలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో అరకు ఎంపీ గుమ్మతనుజారాణి పాల్గొన్న ఉన్నారు. సమావేశాలకు హాజరయ్యేందుకు ఆమె పార్లమెంట్ కేంద్రం నుండి బయలుదేరి వెళు న్నారు. ఫిబ్రవరి 8 వరకు భారత రాజధాని ఢిల్లీలో భారత పార్లమెంటు సమావేశాల నిమిత్తం పలు కేంద్ర కమిటీ సమావేశాల్లో ఆమె పాల్గొంటారు. మరల ఫిబ్రవరి 9నుండి ఆమె అరుకు పార్లమెంట్ పరిధి ప్రజానీకానికి అధికారులకు వైసిపి పార్టీ నాయకులకు /కార్యకర్తలకు అభిమానులకు అందుబాటు ఉంటారని, కావున పార్లమెంట్ పరిధిలోగల అభిమానులు కార్యకర్తలు అధికారులు వైసిపి నేతలు ఈ విషయాన్ని గమనించాలని ఎంపి కార్యాలయం నుండి పక్కన విడుదల చేశారు.




## 1/70 చట్టంజోలికి ఎవరు వచ్చినా సహించం

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో పట్టుకొమ్మలాంటి 1/70 చట్టం జోలికి ఎవరు వచ్చినా సహించబోమని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ ఒక ప్రకటనలో హెచ్చరించారు. శుక్రవారం సత్యన్నారాయణ విలేకరులతో మాట్లాడుతూ1/ 70 చట్టం అనేకమంది ఆదివాసుల బలిదానా వల్లే ఈ చట్టం వచ్చిందని. భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన1/70 చట్టం ఆదివాసులకు రక్షణ కవచం, గుండెకాయ లాంటి ఈ చట్టం ఆదివాసుల ఊపిరి అలాంటి చట్టాల జోలికి ఎవరైనా వస్తే,తమ ప్రాణాలు పణంగా పెట్టి అయినా కాపాడుకుంటామని వారన్నారు. సాక్షాత్తు ఒక సభాపతి మాట్లాడటం ఆదివాసులను అవమానించటమేనని, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాటలు వెనక ప్రభుత్వ రహస్య ఏజెండా ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఆదివాసుల భూములు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని ఒప్పందాలు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకుంది అన్నారు. అయ్యన్న పాత్రుడు మాట్లాడిన మాటలను తక్షణమేఉపసంహరిం చుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చంటి, జల్లి రాజు బాబు, రాధాకృష్ణ పాల్గన్నారు.

## చేపల చెరువుల అక్రమాలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం

### గ్రామ సర్పంచ్ పై ఆరోపణ



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** పంచాయతీ ప్రభుత్వ చెరువుల్లో చేపల విక్రయానికి బహిరంగ వేలం పాట నిర్వహించి రూ. లక్షలు స్వాహా చేశారంటూ పెదనందిపల్లి సర్పంచి సోమిరెడ్డి సన్నిబాబుపై అదే గ్రామానికి చెందిన కొంత మంది లిఖిత పూరకంగా ఆరోపించారు. అతని అవినీతిపై ఆధారాలతో సహా జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామ పంచాయతీకిచెందాల్సిన ఆదాయాన్ని స్వాహా చేసిన సర్పంచిని పదవి నుంచి బర్తరఫ్ చెయ్యాలని వారు డిమాండు చేస్తున్నారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు కొరుప్రోలు రామలింగస్వామి, వార్డుసభ్యుడు వి. రామునాయుడు, సోమిరెడ్డి అమ్మతల్లి నాయుడు తదితరులు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. తమ గ్రామానికి చెందినకోనేరు, భామసాగరం, లక్ష్మీ సాగరం, కంసాల బంద, బొంతువాని బంద,నేరళ్ల చెరువుల్లో చేపల పెంపకంతో పాటు వాటిని విక్రయించుకోడానికి 2022లో సర్పంచి నిర్వహించిన వేలం పాటలో రూ. లక్షకు పైబడి వేలంపాట సొమ్ము వచ్చిందన్నారు. ఆ ఏడాది నుంచి నేటి వరకు చెరువుల మీద వస్తున్న ఆదాయం సుమారు రూ. 5 లక్షల వరకు ఉంటుందన్నారు. ప్రభుత్వ చెరువుల్ని అనధికారికంగా వేలం వెయ్యడమే కాకుండా, వాటి మీద వచ్చిన ఆదాయాన్ని స్వాహా చేసిన సర్పంచిపై విచారణ చెయ్యాలని అధికారుల్ని వారు డిమాండు చేస్తున్నారు. ఈ వేలం పాట విషయమై తాము సమాచార హక్కు చట్టం ద్వారా పంచాయతీ కార్యదర్శి వంతల మోదేశ్వర్రావుని సమాచారం కోరగా వేలంపాట నిర్వహించలేదని లిఖితపూరకంగా సమాధానమిచ్చారన్నారు.లి సర్పంచి వివరణ : ప్రభుత్వ చెరువుల్ని వేలం వేసినట్లు తనపై వచ్చిన ఆరోపణల్ని సర్పంచి సోమిరెడ్డి సన్నిబాబు ఖండించారు. రాజకీయ దురుద్దేశంతో తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజల సొమ్ముని దోచుకు తినే ఖర్మ తనకు పట్టలేదన్నారు.

## మహిళా న్యాయపోరాటానికి సంఘీభావం

### సీపీఎం హుకుంపేట మండల కమిటీ

హుకుం పేట అస్త్రం ప్రతినిధి: హుకుంపేట మండలంలో గత ఐదురోజులు నుండి ఆదివాసీ మహిళా తనభూమి ఆక్రమణకు గురికావడంతో,చంకన బిడ్డ పెట్టుకొని న్యాయం కోసం పోరాడుతున్న గంపారాయి బాలప్రభ కు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,బాలప్రభకు జరిగిన అన్యాయంపై పూర్వాపరాలు అడిగి తెలుసుకొన్నారు. బాలప్రభ ఇచ్చిన సమాచారం ప్రకారం సంబంధిత అధికారులు, అనధికారుల ద్వార ఆదివాసీ గిరిజన సంఘం, గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో దర్యాప్తు చేపడుతామన్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణారావు మాట్లాడుతూ బాలప్రభ చేస్తున్న డిమాండ్ న్యమైనదే అన్నారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం తోపాటు లంచాలకు బానిసలు అవ్వడమే ప్రధాన కారణం అన్నారు. రెవెన్యు అధికారులు అనేక ప్రజా పిర్యాదులను బుట్టదాఖలు చేస్తున్నారని,కనీసం బాధ్యత మరిచి పనిచేస్తున్నారన్నారు. కాబట్టే ప్రజలు ఆందోళనలు చేపడుతున్నారన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయం కోసం పొట్లాడే వారికి గిరిజన సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి. తడిగిరి పంచాయితీ వైస్ సర్పంచ్,కిలో రామారావు,కొంటిలి వైస్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి అడ్డుమండ పార్టీ బాధ్యులు కొర్ర అప్పారావు, పాల్గొన్నారు.




# తల్లి లాంటి బాధ్యతతో పనిచేసి గౌరవాన్ని పొందండి

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి





**అస్త్రం న్యూస్, కనిగిరి :** విధి నిర్వహణ పట్ల తల్లి లాంటి బాధ్యతతో పనిచేసి ప్రజలలో మంచి గుర్తింపు పొందాలని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయమైన అమరావతి గ్రౌండ్ నందు వైద్యాధికారులు, ఆశ వర్కర్ల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గస్థాయిలో ఆరు మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా సిబ్బందికి ఈ సందర్భంగా తగు సూచనలు చేశారు. వైద్య సేవ నిర్వహణలో తల్లి లాంటి బాధ్యత మీదని గ్రహించి బాధ్యతగా పనిచేసి ప్రజల నుంచి మంచి గుర్తింపు పొందాలని అన్నారు. గత కొన్నేళ్లుగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాల లో వైద్యులు లేక కనీస సౌకర్యాలు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. తాను శాసన సభ్యునిగా ఎన్నికైన నాటి నుంచి దృష్టి పెట్టానన్నారు. అందులో భాగంగానే దాతల సహకారంతో ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ తరహా వైద్యశాలగా రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం లోనే తొలిసారిగా కంగారు మదర్ కేర్ విధానాన్ని కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేయటం తో కనిగిరి కి ప్రత్యేక గుర్తింపు తీసుకురావటం జరిగిందన్నారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యాధికారులు, మత్తు డాక్టరు ను, ఇతర వైద్య సేవల సిబ్బందిని తీసుకువచ్చేందుకు 4 నెలల సమయం పట్టిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ తరహా వైద్యం ఉచితంగానే పొందవచ్చునని అందుకు తగిన ఏర్పాట్లు కూడా చేయటం జరిగిందన్నారు. కష్టపడి దాతల సహకారంతో సేవలు అందే విధంగా కృషి చేశానన్నారు. ఈ వైద్య సేవలో తనకు సహకరిస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో అందుతున్న కార్పొరేట్ తరహా వైద్యం గురించి అవగాహన చేసుకుని కంగారు మదర్ కేర్ గురించి అవగాహన పరచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఆశ వర్కర్లు గ్రామాలలోని గర్భిణులను గుర్తించి వారందరికీ సకాలంలో ప్రభుత్వ వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం అయ్యేవిధంగా కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఆశ వర్కర్లు మహిళలు గర్భిణీగా గుర్తించబడినప్పటి నుండి ప్రసవం వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించి వారి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యే విధంగా చూడాలన్నారు. ప్రతి ఆశా వర్కర్ కు నగదు బహుమతి తన సొంత నిధులతో అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. గ్రామస్థాయిలో పుట్టిన బిడ్డలకు వ్యాక్సినేషన్ విధానాన్ని క్రమం తప్పకుండా అందించడం పట్ల భవిష్యత్తులో చిన్నారులు త్వరితగతిన వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. వ్యాక్సినేషన్ పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన వారికి సూచించారు. పేద ప్రజల పట్ల తనకున్న ప్రేమాభిమానాలను ఈ సమావేశం అనంతరం వైద్యాధికారులు ఆశా కార్యకర్తలు వెంటనే ప్రదర్శన గా వెళ్లి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలను, కంగారు మదర్ కేర్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర సింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్న, డాక్టర్ సృజన ,డాక్టర్ ప్రియర్ష నంద ,డాక్టర్ హైమావతి ,డాక్టర్ జి వి ఫణి ,డాక్టర్ ఎం వి జయ కుమార్ , డాక్టర్ తులసీదాస్, డాక్టర్ సందీప్ , డాక్టర్ మంజుల, డాక్టర్ ఫిరోజ్ ,డాక్టర్ మహేష్ , తో పాటు ఆరు మండలాల పరిధిలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఎఈఈ శంకరరావుకు ఘన సత్కారం

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : జనవరి 26 గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని తన సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న స్థానిక సబ్ స్టేషన్ ఏఈఈ కర్రి శంకరరావుకు అలాగే ఇటీవల బదిలీ అయిన సిబ్బందిని, శుక్రవారం సాయంత్రం సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఏఈఈ శంకరరావు మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పని చేస్తూ వినియోగ దారుడకు దగ్గరగా ఉండి సమస్యలు పరిష్కరించడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇటీవల బదిలీ అయిన అరుణ్ కుమార్, సమర్పణరావు, వరదపురెడ్డి వెంకటరావు, రొంగలి నాగేశ్వరరావును సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ముత్యాలనాయుడు, లైన్ ఇనస్పెక్టర్ శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ జె.ముత్యాలనాయుడు తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు లైన్స్ క్లబ్ గ్రీన్ షాక్ బోర్డ్ వితరణ




**అల్లూరి జిల్లా / అనంతగిరి, అస్త్రం ప్రతినిధి:** అనంతగిరి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రీన్ చాకోడ్ మార్కర్ బోర్డ్ లు అందజేశారు. పాఠశాలల్లో విద్యా బోధనకు ఇబ్బందులు ఉన్న పాఠశాలలను గుర్తించి విశాఖపట్నం లైన్స్ క్లబ్ సభ్యులు మంత్రి జగన్నాధ రావు, ప్రకాష్, సత్యనారాయణ ఆధ్వర్యంలో పైడి సీతారాం కుమారుడు వేణుగోపాల్ తండ్రి జ్ఞాపకార్థం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నడిమివలస, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లుంగపార్తి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గంగవరం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (టి.డబ్ల్యూ) బొందుగుడ పాఠశాలలకు గ్రీన్ చాకోడ్,మార్కర్ బోర్డ్ నాలుగు పాఠశాలలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తడబారికి సుబ్బారావు, శెట్టి రాంబాబు, నరాజి మల్లేశ్వరరావు, లెక్కల సూర్యనారాయణ,భాషవాలంటీర్,ఆశ కార్యకర్త, మానస సంస్థ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి జగన్నాధ రావు మాట్లాడుతూ15 ఏళ్ల కాలంలో అనేక సేవా కార్యక్రమాలు గిరిజన ప్రాంతంలో చేయడం విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించడం మాకు ఎంతో సంతోషాన్ని కలగజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టి రాంబాబు, తడబారికి సుబ్బారావు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలు ఎప్పుడు మరువలేనివి వాటిని వినియోగించుకోవడానికి ముందుంటామనితెలిపారు.

## పార్లమెంట్ పరిశీలకులను కలిసిన వైసిపి సేనా



**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** ఇటీవల బాధ్యతలు చేపట్టిన కరణం ధర్మశ్రీని చీడికాడ మండలం వైసిపి సేన మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో నెలకొన్న సమస్యలను వివరించి, ధర్మశ్రీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధర్మ శ్రీ మాట్లాడుతూ వైసిపి పార్టీ అభివృద్ధితోపాటు మీ ప్రాంతంలో అధికార ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గుర్తించి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి ప్రజల వెంట ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా పనిచేయాలని వైసిపి నేతలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు,పరవాడ మహేష్, సిరికి బలరాం, పరవాడ నాయుడు ( సిమెంట్ నాయుడు), సిరి సోలా మహేష్ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపద వేళ పాపన్న హస్తం: ముస్లిం యూత్ సొసైటీ



**ఎర్రగొండపాలెం : అస్త్రం న్యూస్:** మండలం గడ్డమీద పల్లె గ్రామానికి చెందిన మందుల వీర సంధ్య అనే యువతి రక్తహీనత కారణంగా అనారోగ్య సమస్యతో ఎర్రగొండపాలెం పట్టణ రవీంద్ర%ఉ% ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బి పాజిటివ్ బ్లడ్ అవసరం పడగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ వారిని సంప్రదించారు సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ వెంటనే స్పందించి ఆవుల అఖిల్ రెడ్డి అనే యువకుడి చేత బి పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయించి ప్రాణదానం చేశారు..రక్తదానం చేసిన ఆవుల అఖిల్ రెడ్డిని డాక్టర్ మన్నే రవీంద్ర అభినందించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మన్నే రవీంద్ర, డాక్టర్ షేక్ ఇస్మాయిల్, ఆవుల సత్యనారాయణ రెడ్డి, మందుల తిరుపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు



## పొగ మంచుతో ప్రయాణికులకు ఇక్కట్లు

### కనిపించని రహదారులు ఇబ్బందులు పడుతున్నా వాహన చోదకులు

**ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిది:** మండలంలో గత వారం రోజులుగా పొగ మంచు దట్టంగా కమ్మి వేయడంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. సాయంత్రం అయిందంటే చాలు చలి ప్రారంభమవుతుందని తెల్లారేసరికి రహదారులు కనిపించకుండా పొగ మంచు కప్పి వేస్తుందని దీనివల్ల వాహన చోదకులు దారులు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఉదయం 10, 11 గంటల వరకు ఒక మంచు కమ్మి వేయడంతో ప్రయాణికుల తోపాటు, వ్యవసాయం పనులు చేసుకునే రైతులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి అధికంగా ఉండడంతో చిన్నపిల్లలు వృద్ధులు రాత్రులు చలికి తట్టుకోలేక తల్లడిల్లి పోతున్నారు. ద్విచక్ర వాహనాలు కార్లు బస్సులు లారీ లు లైట్లు వేసుకుని వెళ్తున్న రహదారులు కనిపించడం లేదని దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని అభిప్రాయాలు లేకపోలేదు. ప్రయాణికులు నిర్నిత వేగం కన్నా పొగ మంచు ఉన్న సమయంలో నెమ్మదిగా వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు.

## మౌలిక వసతులు కల్పించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిది:** ముంచంగి పుట్టు మండల పరిధిలోగల గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కు మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు పార్టీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 23 పంచాయితీ పరిధి గ్రామాలలో మౌలిక వసతులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. మారుమూల గ్రామాలలో ఇంటర్నల్ రోడ్లు, రోడ్డు లేని గ్రామాలకు గ్రావెల్ రోడ్డు, బీటి రోడ్లు, నిర్మాణాలు చేపట్టి మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని వినతి పత్రం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సందడి కొండబాబు, మాజీ ఎంపీటీసీ, చంద్రబాబు, వైసిపి యువ నేతలు, ఎం రాంప్రసాద్, బాలరాజు లతోపాటు బి దామోదరం పాల్గొన్నారు.

# జంతు సంక్షేమం పైఅవగాహనా




**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి:** జంతు సంక్షేమంపై మండలంలోని కిలగాడ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ జంతు సంక్షేమం అంటే జంతువు శారీరక మానసిక ఆరోగ్యం వాటి నివాసన వివరణ పరిస్థితుల్లకు సంభాదించిన విషయాలు భారత దేశం లో జంతు సంక్షేమ చట్టాలు జంతువుల పై క్రూరత్వం చట్టం 1960 జంతువులకు అవసరమైనా నొప్పి లేదా భాధలను నీవరించడం పై ఈ చట్టం అమలు జరుగుతుందన్నారు. వన్య ప్రాణుల రక్షణ చట్టం 1972అనిమల్ బర్త్ కంట్రోల్ (కుక్క )రూల్స్ (2001) ఇండియన్ పినల్ కోడ్ (1860)ఈ కోడ్ జంతువుల విషం నుండి రక్షించే నిభందనాలు కలిగి ఉంటుంది వన్యప్రాణుల సంరక్షణ చట్టం వాస్తవంగా ఇందుకు సంబంధించి పార్లమెంటులో చట్టం రూపొందిందని. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ పూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత ప్రభుత్వం 1972లో వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని రూపొందించింది. వన్యప్రాణుల అక్రమ విక్రయాలు, వీధి జంతువులపట్ల నిర్లక్ష్యం, కిరాతకంగా, క్షేత్ర జంతువుల పట్ల అమానుష ప్రవర్తన వంటివన్నీ భారత చట్టాల ప్రకారం శిక్షార్హులు కాక తప్పదు అన్నారు. భారత పార్లమెంటు రూపొందించిన జంతువులపట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చుని. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చున్నారు. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం దృవపరుస్తున్నది. జంతు సంక్షేమ దినోత్సవం రోజున జంతు సంక్షేమ ప్రచారంతోపాటుగా జంతు పరిరక్షక శిబిరాలను నిర్వహించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. కిలగడ కస్తూర్బా గాంధీ భాలికల స్కూల్ లో ప్రెసెంటేషన్ ఎక్టివిటీస్ స్టూడెంట్స్ కి కండక్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రోగ్రాం లో డా సౌజన్య దేవి, సిబ్బంది కస్తూర్భా స్కూల్ ప్రిన్సిపాల్ యూ సాయి ప్రసన్న, స్కూల్ టీచర్స్, ఏ ఎచ్ ఏ కే రఘునాధ్ కే రఘురామ్ పాల్గొన్నారు.